వుదయం

www.voodayam.com

# మహిళల భద్రతకు వాణిజ్య సముదాయాల



- **నిర్వాహకులు సహకరించాలి: సీపీ రష్మి పెరుమాళ్**

**సిద్దిపేట, జూలై 31 (వుదయం బ్యూరో)**

రాజీవ్ రహదారి వెంట ఉన్న వాణిజ్య సముదాయాల యజమానులతో గురువారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందస్తు జాగ్రత్త చర్యల ద్వారానే మహిళల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని నొక్కి చెప్పారు. ప్రతి పౌరుడికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందులో భాగంగా వ్యాపార సంస్థల యజమానులు తమ ప్రాంగణాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, భద్రతను పెంచేందుకు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భృంగి ఇంటర్నేషనల్ స్కూల్‌లో బోనాల వేడుకలు



**కోహీర్ జూలై 31 (వుదయం ప్రతినిధి )**

జహీరాబాద్ పట్టణంలోని భృంగి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకైన బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.
ఈ వేడుకల్లో భృంగి విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ ఏ.ప్రమీల భృంగి విద్యాసంస్థల డైరెక్టర్ కె.కుమార స్వామి,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థుల్లో సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు..
వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, ఉపాధ్యాయులు, సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు భక్తి, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ జోషి , ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు..

# స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



**విద్యార్థుల ధర్నా**

**సంగారెడ్డి, జూలై 31:వు దయం.**

జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ. 8,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని,ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పెండింగ్ బకాయిలన్నింటినీ విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాష, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రదీప్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ పటేల్, మహేష్, వినోద్ యాదవ్, నాని, రోహిత్, పవన్, భరత్‌తో పాటు పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ నిర్మూలనకై కమిషనర్ కు వినతి పత్రం



**రంగారెడ్డి జిల్లా ( వుదయం ప్రతినిధి )**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పట్టణంలో మెడికల్ అసోసియేషన్ తరపున స్వచ్ఛందంగా ప్లాస్టిక్ కవర్స్ నిర్మూలిస్తామని ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి కి ఆగస్టు 15వ తారీకు నుండి స్వచ్ఛందంగా ప్లాస్టిక్ కవర్స్ బందు చేస్తామని వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు నటరాజ్ యాదయ్య గుప్తా, రవీంద్రనాథ్ గుప్తా, ఉప్పుల రాములు యాదవ్ , వర్కాల శేఖర్,జగదీశ్వర్ రెడ్డి,కండె ప్రవీణ్, బాణావత్ హనుమంతు నాయక్,పాల్గొన్నారు

# కృష్ణమ్మ ఉగ్ర గుండం

- **24 గేట్లు ఎత్తివేత.. భయోత్పాతం సృష్టిస్తున్న వరద ప్రవాహం!**

**గద్వాల, జులై 31 (వుదయం బ్యూరో)**



శాంత స్వరూపిణి కృష్ణమ్మ ఒక్కసారిగా రౌద్రరూపం దాల్చి ఉగ్ర గుండంగా మారింది. ఎగువన పడుతున్న భారీ వర్షాల దాడికి జూరాల ప్రాజెక్టు జల దిగ్బంధంలో చిక్కుకుంది. క్షణక్షణం సముద్రాన్ని తలపిస్తున్న ప్రవాహంతో అధికారులు 24 గేట్లు ఎత్తివేసి 1.35 లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి ప్రవహింపజేస్తున్నారు. పవర్‌హౌస్‌లో విద్యుత్ ఉత్పత్తిని సైతం గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లినా వరద ఉధృతి తగ్గుముఖం పట్టడం లేదు. పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారడంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు,మత్స్యకారులు క్షణం కూడా నది వద్దకు రావద్దని అధికారులు అత్యంత ఘాటుగా ఆదేశించారు.

# జాతీయ స్థాయిలో చరిత్ర సృష్టించిన శ్రీచైతన్య కేటరాళ్లు!

- **అంతరిక్ష వేదికపై భాస్వత్ ప్రతిభతో ద్వితీయ స్థానం కైవసం.. విజేతలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘన నీరాజనం**

**గద్వాల జూలై 13 (వుదయం బ్యూరో)**

శాస్త్ర, సాంకేతిక రంగాల మహోజ్జ్వల యవనికపై జోగులాంబ గద్వాల జిల్లా బిడ్డలు తమ అమోఘమైన ప్రతిభతో నూతన శకానికి నాంది పలికారు. అంతర్జాతీయ రోదసి పరిశోధనా సంస్థ నిర్వహించిన అత్యంత కఠినమైన జాతీయ స్థాయి పోటీల్లో గద్వాల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్నికైవసం చేసుకుని, విశ్వవేదికపై జిల్లా పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. ఈ అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి వీరతిలకం దిద్ది ఘనంగా సత్కరిం చారు. పుస్తక పరిమితులు దాటి.. ఆవిష్కరణల వైపు ధ్వజమెత్తాలి! ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థ లోకం కేవలం పాఠ్యపుస్తకాల చట్రానికే పరిమితం కాకుండా విజ్ఞాన శాస్త్రం, పరిశోధనలు, నూతన ఆవిష్కరణల వైపు దిశానిర్దేశం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైజ్ఞానిక విప్లవం: నాసా వంటి జగద్విఖ్యాత వేదికలపై గద్వాల విద్యార్థులు తమ ముద్ర వేయడం సాధారణమైన విషయం కాదని, ఇది వారిలోని సృజనాత్మకతకు, సమస్యలను ఛేదించే అద్భుత నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.భవిష్యత్ శాస్త్రవేత్తలు: రాబోయే రోజుల్లో వీరంతా భారత దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసే మహా శాస్త్రవేత్తలుగా, సాంకేతిక నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లాకే గర్వకారణం: తమ అసమాన ప్రతిభతో తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు, జోగులాంబ గద్వాల జిల్లాకు ప్రపంచ స్థాయిలో చిరస్థాయి కీర్తి తెచ్చిపెట్టారని కొనియాడారు. నింగిని తాకిన ప్రతిభా మూర్తులు వీరే! జాతీయ స్థాయిలో గద్వాల తెగువకు, మేధస్సుకు ప్రతీకలుగా నిలిచిన శ్రీచైతన్య విద్యార్థులు: నేహా, సుమన శ్రీ, సుహాస్, గౌతమ్, సహస్ర, మోహన్, నిహాల్, ఫర్హాన్, కౌశిక్, వినయ్, నితిన్, నితేష్. విజయ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ ఘన సత్కార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, ప్రజాప్రతినిధులు ప్రభాకర్ గౌడ్, కిరణ్ నారాయణరెడ్డి, శ్రీచైతన్య గద్వాల శాఖ ప్రిన్సిపాల్ విజయరత్నం, డీన్ మధు తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం సమాజానికి తీరని లోటు

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**వెల్దండ జూలై 31 (వు దయం )**



ఉద్యమ నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని బారసా నేత రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం.ఉద్యమ ఆశయాలను విశ్వసిస్తూ,జీవితాంతం ప్రజల పక్షాన నిలబడి,పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు,తెలంగాణ సమాజానికే తీరని లోటు. ఆయన చూపిన నిబద్ధత,ఉద్యమ స్ఫూర్తి, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావం పార్టీ శ్రేణులకు,భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారుపెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# యోగ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

**డిఎంహెచ్ఓ జయచంద్ర మోహన్**

**నారాయణపేట జూలై 31 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయులకు నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. శుక్రవారం మూడవ రోజు నారాయణపేట జిల్లా వైద్యాధికారి డా. జయ చంద్రమోహన్ హాజరై యోగ వల్ల లాభాల గురించి వివరించారు. నేటితరంలో విద్యార్థులు తీసుకుంటున్న జంక్ ఫుడ్ ల వల్ల పిల్లాడు ఆటల్లో చురుకుదనం తగ్గింది అని విద్యార్థులు పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన అన్ని రంగాల్లో చలాకీగా ఉంటాడు అని పుట్టినప్పుడు ప్రతి ఒక్కరికి ఉండే కణాలు రానురాను తగ్గుతూ వస్తాయని వాటిని పెంచుకునే విధానం ,ఉపవాసం వలన కలిగే లాభాల,పూర్వ కాలం జీవన విధానం ప్రస్తుత ఆధునిక జీవనం విధానం,యోగాసనాలు వలన కలిగే లాభాల గురించి వివరించారు.

**పాఠశాల నిర్వహణలో వ్యాయమ ఉపాధ్యాయుల పాత్ర గొప్పది**

జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాధికారి గోవింద రాజులు హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాయమ ఉపాధ్యాయులు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారని ఇంకా విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే స్థాయికి ఎదిగేలా కృషి చేసి జిల్లాకు మంచిపేరు తీసుకొని రావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ విజయ్ కుమార్,వ్యాయమ ఉపాధ్యాయుల తరగతులు నిర్వహణ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ బాలరాజు, నర్సింహారెడ్డి, వెంకటేష్,రూప,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కార్యదర్శి నర్సిములు, సాయినాథ్ , జిల్లాలోని పిడి లు ,పిఈటి లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**శెట్టి ఆత్మకూరులో ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**లేబర్ కార్డులు, బీమా పథకాలు, పరిశుభ్రతపై ప్రజలకు సూచనలు**

**గద్వాల, జూలై 31 (వుదయం కరస్పాండెంట్)**

జోగులాంబ గద్వాల జిల్లా శెట్టి ఆత్మకూరు గ్రామంలో ఆపరేషన్ మెర్సి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు, సామాజిక అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మితో కలిసి ఓఎంఐఎఫ్ మండల కోఆర్డినేటర్లు వి. అనురాధ, పౌల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా లేబర్ కార్డుల ప్రాముఖ్యత, వాటి ద్వారా లభించే ప్రయోజనాలు, సమృద్ధి సంయోజన బీమా పథకం గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటి సంరక్షణకు తోడ్పడాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ప్రతి కుటుంబం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, విలేజ్ సెక్రటరీ గీత, ఓఎంఐఎఫ్ మండల కోఆర్డినేటర్లు వి. అనురాధ, పౌల్, గద్వాల, ధరూర్ మండలాల హెల్త్ వర్కర్లు, ఒంటరి దళిత మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు**

**తిమ్మాజిపేట, జులై 31 (వుదయం ప్రతినిధి) :**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, వి బి జి రాం లోని లోపాలను సరిచేయాలని, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు పిలుపునిచ్చారు.శుక్రవారంతిమ్మాజిపేట మండలంలోని గొరిట, గుమ్మకొండ, కోతిరెడ్డిపల్లి, తిమ్మాజిపేట తదితర గ్రామాల్లో కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కార్మిక వర్గాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టే పరిస్థితి ఏర్పడిందని, కనీస వేతన చట్టాన్ని కూడా నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. వి బి జి రాం పథకం ద్వారా వ్యవసాయ కూలీల ఉపాధిపై దెబ్బ పడుతుందని, విద్యుత్ చట్టం ద్వారా రైతులపై మళ్లీ విద్యుత్ భారాలు మోపే పరిస్థితి ఉందని అన్నారు.కార్మికులు, కర్షకులు అందరూ ఏకమై జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్, సిఐటియు జిల్లా నాయకురాలు సుమతి, సలేశ్వరం రాజు తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ ముగింపు కాదు... కొత్త ప్రారంభం

- **జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

**నారాయణపేట టౌన్ జూలై 31(వుదయం ప్రతినిధి)**



అంకితభావంతో విధులు నిర్వర్తించడం గొప్ప విషయమని, అదే ఒక నిజమైన ప్రభుత్వ ఉద్యోగి లక్షణమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.
శుక్రవారం నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎ. తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన తహసీల్దార్ శ్రీనివాస్ దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో దాదాపు 39 సంవత్సరాలపాటు నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాస్‌ను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.తాను జిల్లాకు వచ్చి మూడు నెలలు మాత్రమే అయినప్పటికీ, ఈ మూడు నెలల్లో జరిగిన ప్రతి సమీక్షా సమావేశానికి శ్రీనివాస్‌ను తప్పకుండా హాజరుకావాలని సూచించానని, ఏ విషయాన్ని అయినా పూర్తిగా అర్థం చేసుకుని, ఎంతో స్పష్టంగా వివరించేవారని, ఆయన వివరించిన తర్వాత ఇతర తహసీల్దార్లకు కూడా పని పురోగతి, చేయాల్సిన పనులు, లోపాలు వంటి అంశాలు సులభంగా అర్థమయ్యేవని పేర్కొన్నారు. అదే శ్రీనివాస్ ప్రత్యేకత అని ఆమె కొనియాడారు.పదవీ విరమణ అనేది జీవితంలో ఒక ముగింపు కాదని, అది ఒక కొత్త ప్రారంభమని కలెక్టర్ అన్నారు. ఇకపై కుటుంబ సభ్యులు, పిల్లలు, మనవలు, మనవరాళ్లతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా జీవితాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు శ్రీను, వెంకటాచారి, డీఆర్వో రాజేశ్వరి, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, డిప్యూటీ కలెక్టర్ ఫణికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో శ్రీధర్, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, కోస్గి తహసీల్దార్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఎలాంటి వర్గపోరు లేదు



**"మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల స్పష్టత"**

**కోహీర్, జులై 31 (వుదయం ప్రతినిధి):**

కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య ఎలాంటి విభాగాలు కానీ, వర్గపోరు కానీ లేవని పార్టీ మండల నాయకత్వం స్పష్టం చేసింది. స్థానికంగా కొన్ని దినపత్రికల్లో పార్టీ అంతర్గత విభేదాలపై వచ్చిన కథనాలు పూర్తిగా నిరాధారమైనవని వారు ఖండించారు. శుక్రవారం రోజున కవేలి చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కలిసి ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం జారీ చేసే ప్రతి ఆదేశాన్ని, సూచనను శిరసావహిస్తూ మండలంలోని నాయకులు, కార్యకర్తలందరం ఒకే తాటిపై నిలిచి ఐక్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొన్ని పత్రికల్లో వచ్చిన కల్పిత వార్తలను, ఆధారరహిత పుకార్లను కాంగ్రెస్ శ్రేణులు మరియు స్థానిక ప్రజలు ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.వ్యక్తిగత స్వార్థాలకు తావులేకుండా మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా మండలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి సమన్వయంతో, బలమైన ఐక్యతతో ముందుకు సాగుతోందని నాయకులు స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి. కోహీర్ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్.సీనియర్ నాయకులు శంషీర్ ఆలీ. అర్షద్ ఆలీ.కోహీర్ మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి పుట్టగొడుగుల పెంపకం ఉత్తమ మార్గం



**ఆర్‌సెటీ శిక్షణ పూర్తి చేసిన 26 మందికి సర్టిఫికెట్లు పంపిణీ**

**గ్రామీణ యువత, మహిళలు వ్యవసాయ ఆధారిత వ్యాపారాలపై దృష్టి పెట్టాలి : అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు**

**గద్వాల, జూలై 31 (వుదయం కరస్పాండెంట్)**

గ్రామీణ యువత, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పుట్టగొడుగుల పెంపకం వంటి లాభదాయకమైన వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను ఎంచుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. నర్సింగరావు సూచించారు.
యూనియన్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌సెటీ), జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన 10 రోజుల పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జూలై 22 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ ఆఫ్‌సైట్ శిక్షణలో 26 మంది అభ్యర్థులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్న ఉపాధి రంగమని అన్నారు. శిక్షణ పొందిన యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి ప్రారంభించి, భవిష్యత్తులో ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఆచరణలో పెట్టి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. సంప్రదాయ ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వంత స్టార్టప్‌లను ప్రారంభించి, వాణిజ్య స్థాయిలో ఉత్పత్తిని విస్తరించాలని తెలిపారు. పెరుగుతున్న ఆహార, పోషకాహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేపట్టి, సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎగుమతి అవకాశాలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. వ్యాపార స్థాపన, విస్తరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పథకాలు, బ్యాంకుల రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్, బోటనీ విభాగాధిపతి డాక్టర్ కరుణాకర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్. శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రాహుల్, యూనియన్ ఆర్‌సెటీ డైరెక్టర్ డి.ఎం. శ్రీనివాస్, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్క దాడిలో వ్యక్తికి గాయాలు

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేటమండల కేంద్రంలో శుక్రవారం గ్రామానికి చెందిన జీడి రాములు గౌడ్‌పై వీధి కుక్క దాడి చేసింది. ఈ ఘటనలో ఆయన చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి కుక్కను తరిమివేసి, రాములు గౌడ్‌ను చికిత్స నిమిత్తం ప్రగతి ధర్మారం ఆసుపత్రికి తరలించారు. వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, ప్రజల భద్రత దృష్ట్యా గ్రామంలో సంచరిస్తున్న వీధి కుక్కలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పుస్తకాల ధరలపై విచారణ జరపాలి






**: పి డి ఎస్ యు**

**ఐజ, జూలై 31 (వుదయం ప్రతినిధి)**

ఐజ మండల కేంద్రంలోని బ్రైట్ పాత్ లెర్నింగ్ సొల్యూషన్ బుక్ స్టాల్‌లో ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుక్ స్టాల్ నిర్వహణలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రమేయం ఉందని, వారు తమ ఇష్టానుసారంగా పుస్తకాల ధరలను నిర్ణయించి తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం LKG పుస్తకాల సెట్‌కు ₹2,650, UKGకు ₹2,900, 1వ తరగతికి ₹3,251, 2వ తరగతికి ₹3,450, 3వ తరగతికి ₹3,570, 4వ తరగతికి ₹4,120 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి అధిక ధరలతో పుస్తకాలు విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనిపై తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే బ్రైట్ పాత్ లెర్నింగ్ సొల్యూషన్ బుక్ స్టాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే స్టాల్‌ను సీజ్ చేయాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ కోరారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యం: డీఎస్పీ శ్రీనివాసరెడ్డి



**మునగాల, జూలై 31 (వుదయం):**

పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ శ్రీనివాసరెడ్డి శుక్రవారం మునగాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫామ్, పోలీస్ పరికరాలు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌లో రికార్డుల నిర్వహణతో పాటు ఆన్‌లైన్ ఫిర్యాదుల స్వీకరణ, నమోదు విధానాన్ని పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓర్పుతో విని, వారికి భరోసా కల్పించాలని సూచించారు. ప్రాథమిక విచారణను త్వరితగతిన పూర్తి చేసి, ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేయడం ద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించాలని ఆదేశించారు.పెండింగ్ కేసులు లేకుండా ఎప్పటికప్పుడు దర్యాప్తు పూర్తి చేయాలని, ఫిర్యాదు అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి అవసరమైతే అక్కడి నుంచే కేసు నమోదు చేసే విధంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి వద్దకే వెళ్లి పోలీస్ సేవలు అందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై సంజీవరెడ్డి, నడిగూడెం ఎస్సై, మునగాల ఏఎస్ఐ వెంకటరత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫాగింగ్ మర్చిపోయిన మున్సిపాలిటీ

**-దోమల రాజ్యంగా మారిన సూర్యాపేట**

**సూర్యాపేట జూలై 31;వుదయం ప్రతినిధి**

సూర్యాపేట పట్టణాన్ని దోమలు శాసిస్తున్నాయి. పట్టణంలో ఫాగింగ్ మర్చిపోయిన మున్సిపాలిటీ నిర్లక్ష్యం వల్ల దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. పారిశుధ్య నిర్వహణ గాలికి వదిలేయడంతో వీధులన్నీ చెత్తకుండీలుగా, మురుగు కాల్వలుగా మారాయి. ఫలితంగా రాత్రి, పగలు తేడా లేకుండా దోమల దండయాత్ర కొనసాగుతోంది.ప్రతి ఇంట్లో దోమల భయంఇప్పుడు సూర్యాపేటలో ఇంట్లో కూర్చున్నా, బయట నిలబడ్డా దోమల కాటు తప్పడం లేదు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ దోమల బాధతో అల్లాడుతున్నారు. నెలలుగా ఫాగింగ్ వాహనం కనిపించకపోవడం, దోమలు లక్షల్లో పెరిగిపోయాయి. అధికారుల నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పుదోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ముంచుకొచ్చింది. ఇప్పటికే పలు వార్డుల్లో జ్వరాల కేసులు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కానీ అధికారులు మాత్రం కళ్లు



మూసుకుని కూర్చున్నారు.ప్రజల ఆగ్రహం"ట్యాక్స్ లు కడుతున్నాం కానీ కనీస సౌకర్యం లేదు. ఫాగింగ్ అంటే ఏమిటో మర్చిపోయారు. చెత్త తీయరు, మురుగు శుభ్రం చేయరు. ఇలా అయితే మేము ఎక్కడ బతకాలి? ప్రజారోగ్యం కంటే అధికారులకు కమీషన్లే ముఖ్యమా?" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."మా పిల్లలు రోజూ దోమల కాటుతో ఏడుస్తున్నారు. రాత్రిళ్లు నిద్ర లేదు. కాయిల్స్, మ్యాట్స్ పెట్టినా లాభం లేదు" అని ఒక గృహిణి వాపోయింది. వెంటనే స్పందించాలిఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిద్రమత్తు వీడి సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో వెంటనే ఫాగింగ్ చేపట్టాలని, పేరుకుపోయిన చెత్తను తొలగించి, మురుగునీటిలో క్రిమిసంహారక మందులు చల్లాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రోజూ ఫాగింగ్ చేసేలా ప్రణాళిక రూపొందించి ప్రజలను విషజ్వరాల బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు. లేకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# వి బి జి రామ్ జి ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలి



**- సూర్యాపేటలో పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన**

**సూర్యాపేట జులై 31 వుదయం ప్రతినిధి**

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ ఉద్యోగులకు వేతన శ్రేణి (పే స్కేల్) అమలు చేయాలని* వి బి జి రామ్ జి జేఏసీ సూర్యాపేట జిల్లా ట్రెజరర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.
పెన్‌డౌన్, షట్‌డౌన్‌తో నిరసన వి బి జి రామ్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వేతన శ్రేణి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వి బి జి రామ్ జి ఉద్యోగులు శుక్రవారం నుంచి పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వి బి జి రామ్ జి ఉద్యోగులు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణ,ప్రజలకు సేవలందించడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు తగిన వేతన శ్రేణి లేకపోవడం వల్ల ఆర్థిక, సామాజి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన డిమాండ్లుఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు:తమ సేవలకు తగిన గుర్తింపుగా వెంటనే పే స్కేల్ అమలు చేయాలిగత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎఫ్ టి ఈ (ఫుల్ టైం ఎంప్లాయ్) లుగా కన్వర్ట్ చేయాలితమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలినిరసన కొ న సా గు తుం ది ప్ర భు త్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వి బి జి రామ్ జి జేఏసీ నాయకులు, ఉద్యోగులు మౌనిక, ఆశా రాణి, వెంకన్న, ఉమా శంకర్, రఫీ, సతీష్, శివ శంకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుమన్* తదితరులు పాల్గొన్నారు.

# పే స్కేల్ కోసం ఉపాధి హామీ ఉద్యోగుల పెన్‌డౌన్



**కోదాడ, జూలై 31(వుదయం)**

వేతన శ్రేణి (పే స్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ మండలంలోని VBG RAMG (ఉపాధి హామీ పథకం) ఉద్యోగులు శుక్రవారం నుంచి పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసనకు దిగారు. రాష్ట్ర VBG RAMG జేఏసీ పిలుపు మేరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన ఉద్యోగులు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా పనిచేస్తున్నప్పటికీ తగిన వేతన శ్రేణి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించి పే స్కేల్ మంజూరు చేయాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తామని జేఏసీ నాయకులు తెలిపారు. "మా సేవలకు గుర్తింపు కావాలి... మా హక్కుగా పే స్కేల్ కావాలి" అంటూ ఉద్యోగులు నినాదాలు చేశారు.

# ప్రతి ఇంటికి ఆరు మొక్కలు.... నారాయణ గూడెంలో వినూత్న హరిత కార్యక్రమం



**మునగాల, జూలై 31 (వుదయం):**

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మునగాల మండలం నారాయణగూడెం గ్రామంలో "ప్రతి ఇంటికి ఆరు మొక్కలు" అనే వినూత్న కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరు మొక్కలను అందజేసి వాటిని నాటి సంరక్షించేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి, స్వచ్ఛమైన వాతావరణాన్ని నిర్మించేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే 8 వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి



**- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**సూర్యాపేట, జూలై 31:వుదయం ప్రతినిధి**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి పిలుపు మేరకు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ వైఫల్యంఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8,000 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని విమర్శించారు.సచివాలయ ముట్టడి హెచ్చరికబీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాజబోయిన సుమన్, ప్రధాన కార్యదర్శి పరాల సాయి, గణేష్, శివ చరణ్ తదితర విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలుఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల మహా ర్యాలీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఇరవై వేల పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి



**యాదాద్రి భువనగిరి.**

యండి. సలీం, జిల్లా ఉపాధ్యక్షులు, యం. సుందరయ్య, పట్టణ అధ్యక్షులురాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్‌పై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నదని DYFI జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం, పట్టణ అధ్యక్షులు మద్దేబోయిన సుందరయ్య తెలిపారు. శుక్రవారం భువనగిరి పట్టణం బంజారహిల్స్ కాలనీలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను వెనకి తీసుకోవాలని, కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులందరికీ నష్టం జరుగకుండా వయోపరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ వేంటనే విడుదల చేయాలని, లేకుంటే డివైఎఫ్ఐ ఆద్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని అనేక మంది యువత ఉద్యోగాలు లేక తీవ్ర మానసిక, ఆర్థికంగ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన జాబ్ క్యాలండర్ ప్రకారం నోటిఫీకేషన్లు ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. వీరితోపాటు డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ఖరీమ్, అమాన్ అలీ, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# BLO, BLAలకు ప్రత్యేక అభినందనలు



**కోదాడ, జూలై 31(వుదయం)**

కోదాడ నియోజకవర్గంలోని కాపుగల్లు గ్రామంలో SIR ఫారాల నమోదు ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన బీఎల్‌వోలు (BLOలు), బీఎల్‌ఏలు (BLAలు)ను సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి SIR ఫారాల నమోదును విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రతి BLO, BLA ఎంతో కృషి చేశారని అంకితభావం, సమన్వయంతో ఈ లక్ష్యం సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని భువనగిరిలో వేలాదిమంది విద్యార్థులు మహాధర్నా

**యాదాద్రి భువనగిరి.**

10 వేల కోట్లు విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి

విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి

ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు పల్లగొర్ల మోదీరాందేవ్ భువనగిరి : విద్యార్థులకు రావలసిన 10వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వేల మంది విద్యార్థులతో భువనగిరిలో మహా ధర్నా రోడ్లన్నీ విద్యార్థులతో నిండిపోయాయి వందలాది మంది పోలీసులు, విద్యార్థి నాయకులు బస్సుల పైకెక్కి నినాదాలు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్రకన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి పాత పద్ధతిలోనే విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి ,, మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్స్ కు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదు హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను తుంగలోకి తొక్కి ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని బెదిరిస్తుంది ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున MP ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల అనిల్,చిల్లర యశ్వంత్,జినుకల జస్వంత్,అరుణ్,ప్రవీణ్,శివ, లవ్దే రామ్ చరణ్ నాయక్ ,లింగస్వామి, శ్రీకాంత్, హరీష్, దామోదర్, ప్రశాంత్, లోకేష్, మానస,సంతోష, శైలజ, విగ్నేశ్వరి, మౌనిక, సాత్విక,తదితరులు పాల్గొన్నారు

# కాపుగల్లులో PACS మాజీ కార్యదర్శి జానీ మియాకు ఘన సన్మానం



**కోదాడ జూలై 31(వుదయం)**

కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS)లో గత 12 సంవత్సరాలుగా కార్యదర్శిగా సేవలందించిన ఎస్.కే. జానీ మియా పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు జానీ మియాను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జానీ మియా తన విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణతో రైతులకు, సహకార సంఘానికి విశేష సేవలు అందించారని ప్ర శం సిం చా రు . అనంతరం గ్రామ పెద్దలు, PACS సభ్యులు, రైతులు జానీ మియాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ ప్రముఖులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే జీవనాధారం – పందిరి నాగిరెడ్డి



**మునగాల, జులై 31 (వుదయం):**

ఆకుపాముల సమీపంలోని *మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల (చిలుకూరు)*లో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్. ఎస్. రావులు, పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్. వీరయ్యతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మొక్కలు మానవునికి ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను అందించడంతో పాటు విలువైన ఔషధాలకూ మూలమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పాఠశాలకు అందించిన 34 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను నాగిరెడ్డి, ఎస్.ఎస్. రావులు ప్రారంభించారు. నేటి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అత్యంత అవసరమని, ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు ఆధునిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని నాగిరెడ్డి పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు అతిథులు పందిరి నాగిరెడ్డి, ఎస్. ఎస్. రావులను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మచారి, మధు, స్వాతి, రామకృష్ణ, విజయ్ కుమార్, రాధాకృష్ణ, రాజేష్, బాలసైదులు, వీరస్వామి, రాజ్ కుమార్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు ఓబీసీ మహాసభలను జయప్రదం చేయండి: ఎమ్మెల్సీ సత్యం పిలుపు



**సాధించుకుందాం బీసీ హక్కులు.. తరలిరండి భారీగా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బీసీ నేతలు**

**చండూరు, జూలై 31 (వుదయం):** రాబోయే ఆగస్టు 7న బెంగళూరు నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'జాతీయ ఓబీసీ మహాసభల'ను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాసభల ప్రచార పోస్టర్లను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఓబీసీలకు చట్టసభల్లో, ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన తక్షణమే చేపట్టాలని, చట్టసభల మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు స్పష్టమైన 'సబ్‌కోటా' కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచడంతో పాటు రాజకీయంగానూ తగిన ప్రాధాన్యత కల్పించేందుకు ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ పోరాటంలో బీసీ వర్గాలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున బెంగళూరు మహాసభలకు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన నాయకులు అనంత చంద్రశేఖర్ గౌడ్, నల్ల మధు యాదవ్, కార్తీక్ వీరమల్లతో పాటు పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హాస్టళ్లు, పెట్రోల్ బంకుల్లో పౌరసరఫరాల శాఖ ఆకస్మిక తనిఖీలు



**సరుకుల నాణ్యత, ఇంధన కొలతలను పరిశీలించిన DSO వెంకటేశ్వర్లు * నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక***

**చండూరు, జూలై 31 (వుదయం):** చండూరు పట్టణంలోని ప్రభుత్వ హాస్టళ్లు, పెట్రోల్ బంకుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (DSO) వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పలు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన ఆయన, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను, స్టోర్ రూమ్‌లలోని నిత్యావసర సరుకుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, సరుకుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేసి, వినియోగదారులకు అందిస్తున్న ఇంధన పంపిణీ విధానం, కొలతలు, ప్రమాణాలను పరిశీలించారు. రీడింగ్ మెషిన్లు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. వాహనదారులను మోసం చేస్తూ తక్కువ ఇంధనం పోసినా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బంకు యజమానులకు స్పష్టం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీల కార్యక్రమంలో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సైదులుతో పాటు పలువురు పౌరసరఫరాల శాఖ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల నిరసన గళం



**రాష్ట్ర జేఏసీ పిలుపుతో చండూరు MPDO కార్యాలయంలో ఆందోళన పెన్‌డౌన్, సహాయ నిరాకరణకు మద్దతు ఎంపీడీవోకు TG RD JAC సమ్మె నోటీస్**

**చండూరు, జూలై 31 (వుదయం):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో పనిచేస్తున్న సంఘటిత ఉద్యోగులు శుక్రవారం ఆందోళన బాట పట్టారు. కార్యాలయంలోని ఉద్యోగ, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. రాష్ట్ర జేఏసీ చేపట్టిన పెన్‌డౌన్, షట్‌డౌన్, సహాయ నిరాకరణ ఉద్యమ కార్యక్రమాలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ ఆందోళనను ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలని జిల్లా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసనలో పాల్గొన్నట్లు తెలిపారు. మరోవైపు TG RD JAC ఆధ్వర్యంలో VBGRAMG చండూరు విభాగం సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవో యాదగిరికి సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో N. శ్రీనివాస్, అశోక్, సత్యమ్మ, సత్యనారాయణ, వెంకన్న, ఈసీ యాదగిరితో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకత్వానికి వెలుగుల కిరీటం!

**సేవా భావంతోనే నాయకత్వం సాధ్యం: 'సెంట్ తెరెసా లిటిల్ ఫ్లవర్'లో గ్రాండ్ లీడర్‌షిప్ నైట్ ఘనంగా 'స్టూడెంట్ క్యాబినెట్ 2026-27' ప్రమాణ స్వీకార మహోత్సవం ఆకట్టుకున్న "గో అండ్ లైట్ యువర్ వరల్డ్" సాంస్కృతిక ప్రదర్శన**

**మర్రిగూడ, జూలై 31(వుదయం):** విద్యార్థుల్లో నాయకత్వ పటిమ, క్రమశిక్షణ, బాధ్యతారాహిత్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని 'సెంట్ తెరెసా లిటిల్ ఫ్లవర్ స్కూల్'లో 202627 విద్యాసంవత్సరానికి గాను "ఇన్వెస్టిచర్ సెర్మనీ" (నాయకత్వ ప్రమాణ స్వీకార మహోత్సవం) శుక్రవారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ క్యాబినెట్ సభ్యులు బాధ్యతలు స్వీకరించిన ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణలో సందడిగా సాగింది. పచ్చదనం, పసుపు, నీలం, ఎరుపు రంగుల రంగురంగుల అలంకరణలు, చేతిలో వెలుగుతున్న దివిటీ చిహ్నాలతో కూడిన వేదిక విద్యార్థులలోని ఐక్యతకు, చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. ముఖ్య అతిథులు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కలసి 'జ్యోతి ప్రజ్వలన' చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అజ్ఞానాన్ని తారదోలి, జ్ఞానపు వెలుగులను పంచేందుకు ప్రతీకగా నిర్వహించిన ఈ జ్యోతి ప్రజ్వలన అనంతరం స్కూల్ గాయక బృందం ఆలాపించిన ప్రార్థనా గీతం అందరినీ అలరించింది.

కార్యక్రమంలో ప్రధాన ఘట్టమైన నూతన విద్యార్థి నాయకుల పరిచయ వేడుక చప్పట్లతో మార్మోగింది. నూతన క్యాబినెట్ సభ్యులకు ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బ్యాడ్జీలు, సాష్‌లు (రక్షక పట్టీలు) తొడిగి అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల విలువలను కాపాడుతూ, క్రమశిక్షణ, నిబద్ధత, నేరుగా పనిచేస్తామని విద్యార్థి నాయకులు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమానికి అదనపు ఆకర్షణగా విద్యార్థి క్యాబినెట్ బృందం "గో అండ్ లైట్ యువర్ వరల్డ్" (Go and Light Your World) అనే ప్రత్యేక పాటపై చేసిన నృత్య ప్రదర్శన సభను ఎంతగానో ఆకట్టుకుంది. నిజమైన నాయకుడు సమాజంలో వెలుగులను, ఆశను నింపి సానుకూల మార్పు తేగలడని ఈ ప్రదర్శన ద్వారా సందేశాన్ని ఇచ్చారు. సభను ఉద్దేశించి ముఖ్య అతిథి మాట్లాడుతూ.. నాయకత్వం అనేది కేవలం అధికారానికి చిహ్నం కాదని, అది సేవకు ప్రాతిపదిక అని అన్నారు. సహకారం, నిబద్ధతతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 'స్టూడెంట్ క్యాబినెట్ 202627' బృందానికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది. వందన సమర్పణ, అనంతరం జాతీయ గీతాలాపనతో ఈ వేడుక ఘనంగా ముగిసింది.




# పి ఆర్ టి యు మండల నూతన కమిటీ ఎన్నిక





**చిలుకూరు, జులై 31 (వుదయం ):** పి ఆర్ టి యు చిలుకూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం తేజ టాలెంట్ స్కూల్ కోదాడలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ బొల్లి కొండ కోటయ్య , పంచాయతీరాజ్ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు పప్పుల వీరబాబు , మండల సీనియర్ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు రఘు , రాష్ట్ర కార్యదర్శి కొర్ర సూక్య , జిల్లా కార్యదర్శి బెక్కం వెంకటేశ్వర్లు మరియు సంఘానికి పట్టుకొమ్మలైన ప్రాథమిక సభ్యులు సంఘ పెద్దలు పాల్గొన్నారు. 2026 2028 సంవత్సరమునకు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా మాగి.గురవయ్య , అధ్యక్షులు భూక్యా సైదా , ప్రధాన కార్యదర్శిగా రామినేని విజయ్ భాస్కర్ , అసోసియేట్ అధ్యక్షులుగా కీలి శెట్టి నాగేశ్వరరావు ,,మహిళా అసోసియేట్ అధ్యక్షులు అందె భవాని , ఉపాధ్యక్షులు కందరబోయిన నరసింహారావు , మహిళా ఉపాధ్యక్షులు వనజ ,కార్యదర్శి చాంద్ పాషా , మహిళా కార్యదర్శి పల్ల అరుణ ఏకగ్రీవంగా ఎన్నిక కావటం జరిగింది. ఈ రెండు సంవత్సరాల పదవీకాలంలో చక్కటి పనితీరు కనబరిచి,మంచి పేరూ తెచ్చుకుంటూ మండలములో సంఘాన్ని ఉన్నత స్థితికి చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతనంగా ఎన్నికైన మండల సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడమే నా ప్రథమ కర్తవ్యం



**ఎమ్మెల్యే జారే**

**దమ్మపేట, 31,(వుదయం ప్రతినిధి ):** శాసనసభ్యులు జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ మరియు అభివృద్ధికార్యక్రమాలనుపరిశీలించారు. మొదటిగా జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశల గూడెం, జగ్గారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. అనంతరం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బోగి, సారధ కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) చెక్కును అందజేశారు. అదేవిధంగా, శ్రీరాంపురంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు వాటి నాణ్యతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొండివర్రె గ్రామంలో నిర్మిస్తున్న వి, ఓ,భవన నిర్మాణ పనులను, అలాగే పాత చీపురుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన విఓ భవనాన్ని పరిశీలించారు. విద్యా రంగానికి ప్రాధాన్యమిస్తూ, నాగుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల విద్య, మౌలిక సదుపాయాలు మరియు విద్యా పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాగుపల్లి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే , మల్కారం పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిశేటి సత్యప్రసాద్, జిల్లా నాయకులు వాసం శ్రీను ,మాజీ సర్పంచ మడకం రాజేష్ ,సర్పంచులు జగ్గారం సర్పంచ వంక జానికి రాముడు , అకంపాలెం సర్పంచ గురిమూర్తి , శ్రీరాంపురం సర్పంచ కే,రాజశేఖర్ గారు,నాగుపల్లి ఉప సర్పంచ్ కుంపటి వేణు , మారేపగూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర రావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ ,పీఆర్ డీఈ శ్రీధర్ ,పిఆర్ ఏఈ ఝుంకీలాల్ ,మరియు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు...

# పెద్ది సుదర్శన్ రెడ్డికి అంతిమ యాత్రలో పాల్గొన్న



**మాజీ ఎమెల్యే లు సండ్ర,మెచ్చా**

**దమ్మపేట జులై 31,(వుదయం ప్రతినిధి ):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు,బి, ఆర్, ఎస్ పార్టీ ఇంచార్జ్ సండ్ర వెంకట వీరయ్య మరియు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ , పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శుక్రవారం నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సుదర్శన్ రెడ్డి పోషించిన కీలక పాత్రను, నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వారు ప్రార్థించారు.

# తులం బంగారం హామీని వెంటనే అమలు చేయాలి..



**యదాద్రి భువనగిరి**

మహిళా సమాఖ్య ప్రచురణార్థం 31.7.2026మహిళల హక్కుల కోసం పోరాటాలను మరింత ఉధృతం చేద్దాం.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రాకముందు మహిళలకు వివాహ సందర్భంగా కల్యాణా లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (NFIW) జిల్లా అధ్యక్షురాలు సోమన సవిత డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున భువనగిరిలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య మండల 3 మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సంఘం జెండాను జిల్లా అధ్యక్షురాలు సోమన సవిత ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా తులం బంగారం హామీ ఇప్పటికీ అమలు కాకపోవడంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన మహిళలు, యువతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచిపోవడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ద్వారా వేలాది మంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎదిగారని, అదే విధంగా పార్లమెంట్, శాసనసభల్లో కూడా మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా 33 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహిళలపై పెరుగుతున్న హింస, వివక్ష, అసమానతలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల సాధన కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో విస్తృత ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఆలస్యం కొనసాగితే భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ముంతాజ్ బేగం అధ్యక్షతన జరిగిన మహాసభలో దొంతి నిర్మల, బీరకాయల లక్ష్మమ్మ, జిన్నా రాజమణి, ఆడెపు శోభ, చాట్ల శారద, ఇట్టెబోయిన అరుణ, పరుశ పుష్ప, ఇట్టెబోయిన లలిత, అండాలు, వాణి, కృష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ ఆశయాలే మనస్ఫూర్తి







**యదాద్రి భువనగిరి**

ఎండి ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ అడ్వకేట్ గారి మూడవ వర్ధంతి స్మారక సభ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన స్మారక సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య గారు హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ ఇస్మాయిల్ పేదరికం నుండి వచ్చి ఎస్‌ఎఫ్‌ఐ స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో ఆకర్షితులై సిపిఎం పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఐ లు జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. న్యాయ వృత్తిని ఎంచుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో కోర్టులో నిరుపేదల గాని పార్టీ సంబంధించిన కేసులు గాన్ని వాదించేవాడు. ముఖ్యంగా భువనగిరి పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర నిర్వహించారు. గురువు గా సంగు నరేంద్ర అన్నతో మరియు గద్దె నరసింహ, సంగు రవీందర్, ఉదయగిరి శ్రీనివాసు తో కలిసి ఉద్యమ ఎదుగుదలకు ముఖ్యపాత్ర వహించారు. నిలబడిందంటే భువనగిరి పట్టణంలో సిపిఎం పార్టీ లాయర్ గా కొత్త బుచ్చిరెడ్డి సార్ గారు సలహాలు తీసుకొని ముందుకెళ్లేవారు ఇస్మాయిల్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత, యువతులు ముందుకెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమానికి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ మాటూరి బాలరాజ్ జల్లెల పెంటయ్య బురుగు కృష్ణారెడ్డి దాసరి పాండు కల్లూరు మల్లేష్ గుండేటి శ్రీనివాస్ చారి పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు వనం రాజు ఇస్మాయిల్ గారి కుమారుడు ఎండి నేహాల్ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, చింతల శివ, రాహుల్, లలిత, ప్రజా సంఘాల నాయకులు దయ్యాల నరసింహ, పల్లెర్ల అంజయ్య, జయరాములు, ఈర్ల ముత్యాలు, లౌడియా రాజు, అన్నం పట్ల కృష్ణ, ఏదునూరి మల్లేష్, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ పాల్గొన్నారు.

# విబిజిఫ్రామ్‌జీ ఉద్యోగుల నిరసన దీక్ష



**సత్తుపల్లి జూలై 31 (వుదయం ప్రతినిధి)** ప్రభుత్వం ప్రకటించిన పేస్కేల్ వెంటనే అమలు చేయాలని నిరసన వ్యక్తం చేసిన వి.బి.జిమ్ రామ్ జీ ఉద్యోగులు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ విబి జీ రాం జీ ( ఉపాధి హామీ )లో పని చేస్తున్న ఉద్యోగుల పెస్కెల్ మరియు వివిధ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జేఏసీ పిలుపుమేరక వేంసూరు మండల కార్యాలయంలో నీ యం.సి.సి నందు ఉద్యోగులు పెన్ డౌన్ తో నిరసన వ్యక్తం చేశారు. విబిజిరాంజీ ఉద్యోగుల రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ఎండి. జలీల్ ఖాన్ , జీ. నాగేశ్వరరావు, విజయ్ బాబు, యాస్.రజనీ ప్రియ, యం. వీరబాబు, కె దేవమని , ఆఫీస్ అటెండర్లు సత్యనారాయణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చల్లగుళ్ళ నరసింహారావును పరామర్శించిన

**మంత్రి తుమ్మల**

**దమ్మపేట 31,(వుదయం ప్రతినిధి ):** హైదరాబాదులోని ఫిలింనగర్ లోని అపోలో హాస్పటల్లో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు నీ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు అపోలో హాస్పటల్లో మైనర్ ఆపరేషన్ చేయించుకున్న చల్లగుళ్ళ నీ మంత్రి తుమ్మల పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సంబంధింత డాక్టర్స్ తో కూడా మంత్రి తుమ్మల ప్రత్యేకంగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

# నల్లగొండ చౌరస్తా గుంతలు పూడ్చాలి



యదాద్రి భువనగిరి

నల్లగొండ చౌరస్తా దగ్గరలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి : కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, తాహెరా బబ్లు 22 మరియు 8 వ వార్డు పరిధిలోని నల్లగొండ చౌరస్తా దగ్గర మరియు న్యూ రామ్ నగర్ వెళ్లే మలుపు వద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉందని R&B DEE గారికి వార్డు కౌన్సిలర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రోజూ స్కూల్ పిల్లలు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని చెప్పడం జరిగింది.దీనికి DEE గారు సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, తాహెరా బబ్లు, నాయకులు కొల్తూరి కిషోర్ పాల్గొన్నారు. సదా మీ సేవలో

జాలిగం విఘ్నేష్ 22వ వార్డు కౌన్సిలర్

# వేతన శ్రేణి కోసం ఉపాధి హామీ పథకం ఉద్యోగుల కలం దించి, విధులు బహిష్కరించి నిరసన

మునగాల, జులై 31 (వుదయం):



రాష్ట్ర ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా మునగాల మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులు శుక్రవారం నుంచి కలం దించి, విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఇప్పటికీ తమకు తగిన వేతన శ్రేణి కల్పించకపోవడంతో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి, ఉపాధి హామీ పథకం ఉద్యోగులకు తగిన వేతన శ్రేణి మంజూరు చేయాలని వారు కోరారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు "మా సేవలకు గుర్తింపు కావాలి... మా హక్కుగా వేతన శ్రేణి కావాలి" అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు, మండలంలోని ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పాల్గొన్నారు

# కోదాడను మోడల్ కోర్టుగా తీర్చిదిద్దుతాం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద

కోదాడ, జులై 31(వుదయం)



కోర్టు ఫైళ్ల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కోదాడ కోర్టును మోడల్ కోర్టుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద తెలిపారు.

శనివారం కోదాడలో నిర్మాణంలో ఉన్న నాలుగు కోర్టుల నూతన కాంప్లెక్స్ భవనాలను ఒకటవ అదనపు జిల్లా జడ్జి శివరాం ప్రసాద్తో కలిసి ఆమె పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.

అనంతరం సబ్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, బార్ అసోసియేషన్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కోదాడలో కోర్టు భవనాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆధునిక సాంకేతికతతో కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి, వ్యాజ్యదారులకు సత్వర న్యాయం అందించేలా కోదాడ కోర్టును ఆదర్శ కోర్టుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, అదనపు జిల్లా జడ్జి శివరాం ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జానీ పాషా, మహిళా ప్రతినిధులు ధనలక్ష్మి, హేమలత, దుర్గ, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



## 2 కిలోల గంజాయి, బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం

కోదాడ, జూలై 31(వుదయం)

కోదాడ పట్టణ పరిధిలో గంజాయి విక్రయానికి సిద్ధం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయి, ఒక బైక్, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. దుర్గాపురం ఎక్స్‌రోడ్ ఖమ్మం బైపాస్ సమీపంలోని తూములూరి శ్రీనివాసరావు మామిడి తోటలో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా ప్యాక్ చేసి విక్రయానికి సిద్ధం చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అం దిం ద న్నా రు . స మా చా రం మేరకు పోలీసులు దాడి నిర్వహించి ఆవిడి రాఘవ (27), పంది వినోద్ (24) అనే ఇద్దరిని అదుపులోకి తీసుకూని వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయి, ఒక మోటార్‌సైకిల్, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. విచారణలో గతంలో కూడా వారిపై పలు కేసులు నమోదైనట్లు గుర్తించినట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో ఇతరుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్సై అజయ్తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎల్ఓలకు చీర సారెతో ఘన సన్మానం



## సర్ ప్రక్రియలో 100% విజయానికి గుర్తింపు

సూర్యాపేట

జూలై 31;వుదయం ప్రతినిధి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో ప్రతి ఓటరును కలిసి తమ వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అందేలా విశేష కృషి చేసిన బిఎల్ఓలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి సూచనల మేరకు సర్ ప్రోగ్రాం ఇన్ ఛార్జ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా ఉపాధ్యక్షులు కుంట్ల వెంకట నాగిరెడ్డి శుక్రవారం మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వంతింటి ఆడపిల్లకు ఇచ్చినట్లు సారెబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్ కాంగ్రెస్ మండల ఇంచార్జ్ దండి రమేష్ ఆధ్వర్యంలో సోలిపేట, రామచంద్రపురం, రత్నపురం, రామరం, దుబ్బ తండా, సపవత్ తండా, రాజు నాయక్ తండా, టేకుమట్ల గ్రామాల్లో స్వంతింటి ఆడపిల్లకు సారె ఇచ్చినట్లు సర్ ప్రోగ్రాంలో నూటికి నూరు శాతం ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేసిన ప్రతి మహిళా బిఎల్ఓకు చీర పెట్టి, శాలువాలతో సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ సహకారంఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మండలంలోని అన్ని బూత్ లలో సర్ ప్రక్రియను నూరు శాతం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలను, నాయకులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసి సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాము అడిగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, నాయకుల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.పాల్గొన్న వారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపాముల సుధీర్, సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, చింత కేశవులు, నక్క లింగయ్య, బిఎల్ఓలు,జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకట్ నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ సుధీర్, ఉప సర్పంచ్ ఉయ్యాల ఆదినారాయణ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు జలగం రవీందర్, సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఘన సత్కారం



యదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి:యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారు నేడు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో పోలీసు శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు పదవీ విరమణ పొందిన సిబ్బంది పోలీసు శాఖకు అందించిన విలువైన సేవలను అభినందించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో వారు నిర్వర్తించిన బాధ్యతలను ప్రశంసించారు.పదవీ విరమణ పొందిన సిబ్బంది:1. ఎం.డి. కాజా లతీఫ్, ఏఎస్ఐ - తుర్కపల్లి పోలీస్ స్టేషన్2. ఎం.డి. నుస్రత్ అలీ, ఏఎస్ఐ - మహిళా పోలీస్ స్టేషన్, భువనగిరి3. కె. శ్రీనివాసులు, ఏఎస్ఐ - ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, చౌటుప్పల్పోలీసు శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు నిబద్ధతతో సేవలందించినందుకు గాను వారి సేవలను గుర్తిస్తూ ఎస్పీ గారు సత్కరించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ అనంతరం వారు మరియు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతమైన మరియు సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.పోలీసు శాఖకు, ప్రజలకు వారు అందించిన సేవలకు గుర్తుగా ఈ సత్కార కార్యక్రమం నిర్వహించబడింది.

# దమ్మపేట గ్రామ సభలో అభివృద్ధి ప్రణాళిక నిర్వహణ

దమ్మపేట,

జూలై31 (వుదయం ప్రతినిధి ):



రాబోవు మూడు సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జి.పి.డి.పి గ్రామ సభను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అధ్యక్షతన కార్యదర్శి బండి అనంత్ కుమార్ శుక్రవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పలు ప్రతిపాదనలు చేయవలసిందిగా కోరారు. అందరూ కలిసి తీర్మానం చేసే ఇట్టి గ్రామ సభ ఫొటోలను, వీడియోలను నిర్ణయ యాప్ లో అప్లోడ్ చేయాలి అని ఇట్టి వివరాలు పంచాయతీరాజ్ కమిషనర్ కు చేరుతుందని తెలియజేశారు. పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల ఇచ్చిన ప్రతిపాదనలలో ఇంకుడు గుంత నిర్మాణాలు, ప్లాస్టిక్ నిషేధం, డ్రైన్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ లో టాయిలెట్స్ నిర్మాణం, కల్వర్ట్/బ్రిడ్జ్ నిర్మాణం, 5 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 1500 ఎల్.ఇ.డి లైట్లు, 2000 పంపు కనెక్షన్లు, రూఫ్ వాటర్ సంరక్షణ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 10 కిలోమీటర్ల మంచినీటి పైపులైను, ఓవర్ హెడ్ ట్యాంక్ రిపేర్లకు, స్మశాన వాటిక, పాఠశాలలకు తదితర ప్రధానమైన వాటికోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం, రైతుల పొలాల్లో ఫామ్ పాండ్స్ నిర్మాణం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంకుడు గుంత, శానిటరీ కాంప్లెక్స్, కమ్యూనిటీ ఇంకుడు గుంత తదితర వాటిని తీర్మానం చేశారు. భగీరథ నీళ్లు తాగడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని గ్రామ ప్రజలకు నుండి ఫిర్యాదులు ఉన్నాయని కానీ భగీరథ నీళ్లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని శుద్ధి చేసి స్వచ్ఛమైన నీరు అందిస్తుందని. 2026 సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు వాటర్ ట్యాంక్ మోటర్లకు వచ్చిన కరెంటు బిల్లు ఖర్చు 54 లక్షలు అని తెలియజేశారు. ఈ సభలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, దాసరోజు సరిత రామారావు, పూనెం పోలమ్మ, బద్దె వెంకటలీల గ్రామస్తులు చిన్నశెట్టి యుగంధర్, ముక్తేశ్వరరావు, గోపి, పిట్టల శ్రీనివాసరావు, గట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి గురుకుల పాఠశాల పరిశీలన

యదాద్రి భువనగిరి



రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు తదితరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులకుసూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ ఏఈ, గృహనిర్మాణ శాఖ ఏఈలతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న పనుల పురోగతి, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విధులకు హాజరవుతున్న సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఏఈలు ఆశిష్ రాఘవ, సందీప్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు సైదిరెడ్డి, అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ ఆశయాలను సాధిద్దాం



యదాద్రి భువనగిరి

అడ్వకేట్ గారి మూడవ వర్ధంతి స్మారక సభ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన స్మారక సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య గారు హాజరై మాట్లాడుతూకామ్రేడ్ ఇస్మాయిల్ పేదరికం నుండి వచ్చి ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో ఆకర్షితులై సిపిఎం పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఐ లు జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. న్యాయ వృత్తిని ఎంచుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో కోర్టులో నిరుపేదల గాని పార్టీ సంబంధించిన కేసులు గాన్ని వాదించేవాడు. ముఖ్యంగా భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర నిర్వహించారు. గురువు గా సంగు నరేంద్ర అన్నతో మరియు గద్దె నరసింహ, సంగు రవీందర్, ఉదయగిరి శ్రీనివాసు తో కలిసి ఉద్యమ ఎదుగుదలకు ముఖ్యపాత్ర వహించారు. నిలబడిందంటే భువనగిరి పట్టణంలో సిపిఎం పార్టీ లాయర్ గా కొత్త బుచ్చిరెడ్డి సార్ గారు సలహాలు తీసుకొని ముందుకెళ్లేవారు ఇస్మాయిల్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత, యువతులు ముందుకెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమానికి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ మాటూరి బాలరాజ్ జల్లెల పెంటయ్య బురుగు కృష్ణారెడ్డి దాసరి పాండు కల్లూరు మల్లేష్ గుండేటి శ్రీనివాస్ చారి పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు వనం రాజు ఇస్మాయిల్ గారి కుమారుడు ఎండి నేహాల్ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, చింతల శివ, రాహుల్, లలిత, ప్రజా సంఘాల నాయకులు దయ్యాల నరసింహ, పల్లెర్ల అంజయ్య, జయరాములు, ఈర్ల ముత్యాలు, లౌడియా రాజు, అన్నం పట్ల కృష్ణ, ఏదునూరి మల్లేష్, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ పాల్గొన్నారు.

# మాదక రహిత యువతే వికసిత్ భారత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జూలై 31 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేరా యువ భారత్ ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అనే అంశంపై జిల్లాస్థాయి ఎనిమిది విభాగాల పోటీలు శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. శివ నాయక్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం ప్రాంతం ఛత్తీస్‌గఢ్ సరిహద్దుకు సమీపంలో ఉండటంతో యువత మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అవగాహన లోపంతో యువత తప్పుదారి పట్టి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతపై ఒకసారి క్రిమినల్ కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతి యువకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కవితా రచన, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాసం, గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిల్మ్/రీల్స్, స్కిట్ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.జిల్లాస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి విజేతలు:పెయింటింగ్ - పి. అనూష షార్ట్ ఫిల్మ్/రీల్స్ - బి. రమ్యకవితా రచన - జి. అక్షయస్లోగన్ రైటింగ్ - ఇ. కళ్యాణిఉపన్యాసం - బి. పద్మావతిస్కిట్ - కె. స్రవంతి అండ్ టీంగ్రూప్ డాన్స్ - సిహెచ్. నీలిమ అండ్ టీంగ్రూప్ సాంగ్ - పి. ధన్మిక అండ్ టీంజిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ఎం. వెంకట్ రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. శివ నాయక్, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ఎం. వెంకట్ రాంబాబు, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

**ఆగస్టు 1న జీఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నాకు పిలుపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జూలై 31 (వుదయం ప్రతినిధి)



సింగరేణి సంస్థ పరిధిలోని మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1న మధ్యాహ్నం 3:00 గంటలకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సెంట్రల్ మరియు బ్రాంచ్ ఫిట్ కార్యదర్శులతో కలిసి నాయకులు, కార్మికులు, ఉద్యోగులను విస్తృతంగా కలిసి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం పీవీకే-5 ఇంక్లైన్, వీకే కోల్ మైన్స్, సివిల్ విభాగం ఉద్యోగులను కలిసి ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించడం ద్వారా సంస్థ భవిష్యత్తు, కార్మికుల ఉపాధి భద్రత, బొగ్గు ఉత్పత్తి పెరుగుదలకు దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని విభాగాల ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# కుష్ణపల్లి–సుస్మీర్ ఒర్రెల వద్ద రవాణా పునరుద్ధరణ.

**ఎమ్మెల్యే ఆదేశాలతో ఇసుక మేటలు తొలగింపు.**

**ఎంపీడీ ఓ ప్రవీణ్ కుమార్.**

ఆసిఫాబాద్

( వుదయం ప్రతినిధి )

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల పరిధిలోని కుష్ణపల్లి, సుస్మీర్ గ్రామాల మధ్య ఉన్న ఒర్రెల వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నాలుగు గ్రామాలకు ప్రజా రవాణా పూర్తిగా నిలిచిపోయింది.

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు ఒర్రెల వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.దీంతో నాలుగు,జీపీ గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం పునరుద్ధరించబడింది. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దాతకు పాఠశాల కృతజ్ఞతలు



**యదాద్రి భువనగిరి**

గూడూరు సహజ ఆనంద రెడ్డి అలియాస్ శంకర్ రెడ్డి గారూ మన గూడూరు ప్రాథమిక పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ సుమారు 75000/ వేల రూపాయల విలువగల... 12 స్టడీ టేబుల్స్, మూడు క్లాసు రూమ్ టేబుల్స్ ఇప్పించడమైనది.... గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తున్న గూడూరు శంకర్ రెడ్డి గారికి.... హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.... శంకర్ రెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకొని..... మన ఊరు పాఠశాలలో చదువుకున్నంత వారు వీలైనంతగా తమ వంతు సహాయం ఊరికి బడికి అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము...

# గోదావరి వరదపై జిల్లా యంత్రాంగం హై అలర్ట్

**మూడవ ప్రమాద హెచ్చరికకు ముందస్తు చర్యలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జూలై 31 (ఉదయం ప్రతినిధి)**




గోదావరి నదిలో వరద ఉధృతి గంట గంటకు పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ మేరకు భద్రాచలం డివిజన్ పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు మండలాల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వరద పరిస్థితులను సమీక్షించారు.సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం నిరంతరం పెరుగుతోందన్నారు. సమ్మక్క బ్యారేజ్ నుంచి సుమారు 14.6 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

గర్భిణీలు, వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఇప్పటివరకు 17 మంది గర్భిణీలను సురక్షితంగా ఆరోగ్య కేంద్రాలకు తరలించగా, మరో 10 మందిని తరలించే ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్‌కు వివరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంబులెన్స్‌లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.వరద నీరు రహదారులపైకి వచ్చే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి భారీ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వాగులు, వంకలు, వరద నీటితో నిండిన రహదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు దాటకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, వాగులు, నదీ తీర ప్రాంతాలకు ప్రజలను అనుమతించవద్దని, అటవీశాఖ అధికారులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వరద ప్రభావానికి గురయ్యే అవకాశమున్న వృద్ధాశ్రమాలు, పాఠశాలలు, విద్యాలయ వసతి గృహాలను ముందుగానే గుర్తించి అక్కడ ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. విద్యార్థులు, వృద్ధులు, ఇతర బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రమైన భోజనం, విద్యుత్, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. భద్రాచలం పట్టణంలో వరద బాధితుల కోసం తొమ్మిది పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే అదనపు కేంద్రాలను కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల్లోని ప్రతి గ్రామంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు తాజా సమాచారం అందించాలని, ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి వరద పరిస్థితులను నిరంతరం సమీక్షించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, భద్రాచలం డివిజన్ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు, వైద్య ఆరోగ్య, అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 42 ఏళ్ల సేవకు ఘన నివాళి



**విధులకు వీడ్కోలు పలికిన సయ్యద్ అమీర్ అలీ**

**ఖమ్మం/ జూలై 31:**

ప్రజాసేవనే పరమావధిగా భావించి 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, ధైర్యసాహసాలతో సేవలందించిన సయ్యద్ అమీర్ అలీ అధికారికంగా పదవీ విరమణ పొందారు.సేవా కాలమంతా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన ఆయన తన విధులను అంకితభావంతో నిర్వహించి సహచరుల ప్రశంసలు, ప్రజల అభిమానాన్ని పొందారు. క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచిన ఆయన పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందుకుని తన సేవలను మరింత గౌరవప్రదంగా నిలిపారు.ఈ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సయ్యద్ అమీర్ అలీకి ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఆయన సేవలను కొనియాడారు."ఒక యూనిఫాం ఈ రోజు విశ్రాంతి తీసుకుంటోంది... కానీ ఆ యూనిఫాంలో నిలిచిన నిజాయితీ, ధైర్యం, కర్తవ్యనిష్ఠ, ప్రజాసేవ చరిత్రగా చిరకాలం నిలిచిపోతాయి. 42 ఏళ్ల అంకిత జీవితానికి హృదయపూర్వక సెల్యూట్" అంటూ పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ కోరుకున్నారు. పాల్గొన్నవారు ధర్మపత్ని: సలీమా సయ్యదుమారుడు: సయ్యద్ టిప్పు సుల్తాన్కుమార్తెలు:సయ్యద్ రాజియా సుల్తానాహుమేరా మొహమ్మద్ అల్లుళ్లు: సయ్యద్ అహ్మద్ బాషామొహమ్మద్ అబ్దుల్ ఘనీకోడలు:తాహిరా సుల్తాన్మనవలు -మనవరాళ్లు: రుమైజా ఫాతిమాఅబ్దుల్ ముకీత్ఉజైర్ అహ్మద్ఎరమ్ ఘనీఒమర్ ఫర్హాన్ అర్యా ఫాతిమా

# నిబంధనలకు రాజకీయ బంధం!



**చండూరు, జూలై 31 (ఉదయం):**

పట్టణ పరిధిలో చట్టం తన పని తాను చేసుకుపోతుందో లేదో తెలియదు కానీ.. స్థానిక ప్రజాప్రతినిధుల దెబ్బకు అధికారులు మాత్రం 'మా పనేదో మేం చూసుకుంటాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలను నడిరోడ్డుపై పాతిపెడుతూ, ప్రజల నడకకు సైతం తావులేకుండా నడి సెంటర్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపాలిటీ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.ఫుట్‌పాత్ ఏది తండ్రీ..?చండూరు పట్టణంలోని నడి సెంటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా శరవేగంగా కమర్షియల్ మడిగల (షెట్టర్ల) నిర్మాణం జరుగుతోంది. కనీసం సాధారణ ప్రజలు నడవడానికి స్థలం (ఫుట్‌పాత్) కూడా విడవకుండా ఈ నిర్మాణాలు చేపడుతుండటం గమనార్హం. సాధారణ పౌరుడు చిన్న రేకుల షెడ్డు వేసుకుంటే జీపీలలో వచ్చి కూల్చివేసే అధికారులు.. ఈ నిర్మాణాల్లో ఒక ప్రజాప్రతినిధితో పాటు ఇద్దరు పట్టణ ప్రముఖులు భాగస్వాములు కావడంతో కనీసం ఆ వైపు చూడటానికి కూడా భయపడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్మిషన్ లేదు.. డాక్యుమెంట్లూ సరిగ్గా లేవు!మున్సిపాలిటీ నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే ఇష్టారాజ్యంగా మడిగలను నిర్మిస్తున్నట్లు సమాచారం. 'సామాన్యులకైతే ఒక రూల్.. ప్రజాప్రతినిధులకు మరో రూలా?' అని చండూరు ప్రజలు బహిరంగంగానే మండిపడుతున్నారు. అనుమతులు రాకముందే నిర్మాణాలు ఎలా సాధ్యం? ఈ అక్రమ నిర్మాణాలపై 'ఉదయం విలేఖరి' స్థానిక మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. "సదరు స్థలానికి సంబంధించి సరైన డాక్యుమెంట్లు లేకపోవడం వల్ల అనుమతులు ఇవ్వలేదు. వారు స్థల ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అనుమతులకు అప్లై చేయడానికి సిద్ధంగా ఉన్నారు" అని కమిషనర్ వివరణ ఇచ్చారు.అయితే ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే.. ఇంకా అనుమతులు దరఖాస్తు చేసే ప్రక్రియలోనే ఉంటే, నిర్మాణాలు శరవేగంగా ఎలా పూర్తవుతున్నాయి? కమిషనర్ స్వయంగా 'పర్మిషన్ లేదు' అని ఒప్పుకున్నా, పనులు ఆపడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేది ఇప్పుడు పట్టణంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చండూరు నడి సెంటర్లో జరుగుతున్న ఈ అక్రమ కమర్షియల్ నిర్మాణాలపై విచారణ జరిపి, ఫుట్‌పాత్‌ను ఆక్రమించకుండా ప్రజా ప్రయోజనాలు కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడు ఏఐటీయూసీ జిల్లా మూడో మహాసభలు

**- రాష్ట్ర నేతలు, ఎమ్మెల్సీ హాజరు**

**సూర్యాపేట జూలై 31;**
**ఉదయం ప్రతినిధి**




ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సూర్యాపేట జిల్లా మూడో మహాసభలు ఈరోజు జరగనున్నాయి. ఈ మహాసభల ఏర్పాట్లను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

హాజరుకానున్న ప్రముఖులుఈ జిల్లా మహాసభలకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, సిపిఐ ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొంటారని శ్రీనివాసరావు తెలిపారు.కార్మికుల సమస్యలపై చర్చమహాసభలో కార్మికుల సమస్యలు, హక్కుల సాధన, కనీస వేతనాల అమలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలు చేస్తామని పేర్కొన్నారు. ఏర్పాట్లలో పాల్గొన్నవారుఈ ఏర్పాట్లలో ఏఐటీయూసీ గౌరవ సలహాదారులు చామల అశోక్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారాం, సూర్యాపేట ప్రాంతీయ కార్యదర్శి సాయిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు బూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముప్పు ప్రాంతాల్లో కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జూలై 31(ఉదయం ప్రతినిధి)**



గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం సారపాక-రెడ్డిపాలెం, తూర్పాక-దుమ్ముగూడెం ప్రధాన రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద పరిస్థితులను స్వయంగా అంచనా వేసి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.సారపాక-రెడ్డిపాలెం ప్రధాన రహదారిని పరిశీలించిన కలెక్టర్, గోదావరి నీటిమట్టం మరింత పెరిగితే రహదారిపై వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా అవసరమైతే వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ఆ మార్గంలో వాహనాలు, ప్రజలు ఎవరూ ప్రయాణించకుండా పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం తూర్పాక-దుమ్ముగూడెం ప్రధాన రహదారిని పరిశీలించిన కలెక్టర్, ఆ మార్గంపై ఇప్పటికే వరద నీరు చేరడంతో రాకపోకలను నిలిపివేసి రహదారిని మూసివేసినట్లు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బ్యారికేడ్ల వద్ద నిరంతరం పోలీసు బందోబస్తు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు వరద నీటిలోకి వెళ్లకుండా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చర్యలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలను అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# బ్రెడ్‌లో ఈగ... గద్వాలలో భయం భయం!

**గద్వాల**
**జూలై 31 (ఉదయం బ్యూరో)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వ్యాపారుల అడ్డగోలు దోపిడీ, బాధ్యతారాహిత్యం పరాకాష్టకు చేరాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆహార భద్రతా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైం దనడానికి పట్టణంలో వెలుగుచూసిన ఈ ఘటనే సజీవ సాక్ష్యం. కోట సమీపంలోని ఓ బేకరీలో విక్రయించిన బ్రెడ్ ప్యాకెట్‌లో ఈగ ప్రత్యక్షం కావడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. కడుపులోకి విషం... ప్యాకింగ్‌లో ఈగం! వివరాల్లోకి వెళ్తే... ఓ వినియోగదారుడు సదరు బేకరీలో కొనుగోలు చేసిన బ్రెడ్ ప్యాకెట్‌ను ఇంటికి వెళ్ళి తెరిచి చూడగా, అందులో కాలిన స్థితిలో ఉన్న ఈగను చూసి షాక్‌కు గురయ్యాడు. పాలు, బ్రెడ్ వంటివి ఇంట్లో చిన్నపిల్లలు, వృద్ధులు అత్యంత నమ్మకంతో తినే ఆహార పదార్థాలు. అలాంటి బ్రెడ్ తయారీలోనే ఈ స్థాయి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంటే... ఇక బేకరీల వెనుక ఉన్న ప్రాసెస్, పరిశుభ్రత ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాసుల వేటలో పడి పౌరుల ఆరోగ్యంతో వ్యాపారులు ఆడుకుంటున్న చెలగాటానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. మామూళ్ల మత్తులో యంత్రాంగం? పట్టణంలో వెలసిన పదుల సంఖ్యలోని బేకరీలు, హోటళ్లు, స్వీట్ షాపుల్లో అసలు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు నెలకు ఒకసారి కూడా తనిఖీలు చేసిన పాపాన పోలేదని, కేవలం మామూళ్ల మత్తులోనే జోగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీల భయం లేకపోవడంతోనే వ్యాపారులు నిల్వ సరుకులు, ఈగలు, పురుగులు తిరిగే అపారిశుధ్య వాతావరణంలోనే పదార్థాలను తయారు చేసి మార్కెట్లోకి వదులుతున్నారు. వెంటనే సీజ్ చేయాలి...క్రిమినల్ కేసులు పెట్టాలి! ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని జిల్లా ప్రజలు నిలదీస్తున్నారు. సదరు బేకరీ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేసి సీజ్ చేయాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఒక్క బేకరీకే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని బేకరీలు, హోటళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించి ప్రజారోగ్యానికి భద్రత కల్పించాలని కోరుతున్నారు.

# ఆగస్టు 13 నుండి నెల రోజుల పాటు శ్రావణ మాస ఉత్సవాలు

**కోహీర్,**
**జూలై 31 సంగారెడ్డి**



జిల్లా కోహీర్ మండలం ప్రసిద్ధి గాంచిన బడం పేట్ గ్రామంలోని శ్రీ భద్రకాళి సామెత శ్రీ రచ్చన్న స్వామి దేవస్థానంలో ఈ ఏడాది శ్రావణ మాస ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ ప్రకటించింది. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆగస్టు 13 నుండి సెప్టెంబర్ 12 వరకు (శ్రావణ శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు) నెల రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ఉత్సవాల ముఖ్యాంశాలు: ప్రత్యేక పూజలు: శ్రావణ మాసం సందర్భంగా ప్రతిరోజూ స్వామివారికి బిల్వార్చన మరియు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తారు. స్వామివారి కళ్యాణం: సెప్టెంబర్ 12న (భాద్రపద శుద్ధ పాడ్యమి) శ్రీ భద్రకాళి సమేత రచ్చన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరగనుంది. పూజ రుసుము: నెల రోజుల బిల్వార్చన, కుంకుమార్చన పూజల్లో పాల్గొనగోరే భక్తులకు రుసుము ₹2,500/ గా నిర్ణయించారు. ఈ రుసుము చెల్లించిన భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రాలు మరియు ప్రసాదాలను అందజేస్తారు. ఆలయ అభివృద్ధి మరియు ఉత్సవాల నిర్వహణకు విరాళాలు అందించాలనుకునే భక్తులు కెనరా బ్యాంక్ (మల్చెల్మ శాఖ) అకౌంట్ నంబర్ 34072200002948 (IFSC: CNRB0013407) ద్వారా జమ చేయవచ్చని కమిటీ తెలిపింది.

మరిన్ని వివరాలకు 9949459110, 9666670383, 8096834957 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆలయ నిర్వహణ అధికారి మరియు పురప్రముఖులు కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండ



**రాయపర్తి,**
**జూలై 31(ఉదయం ప్రతినిధి):**

మండలం సన్నూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు గూబ సోమక్క, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బుద్ధ పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరామర్శించారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఒక ఆయిల్ క్యాన్‌ను సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్నపాక రజిత-రాంబాబు, ఉపసర్పంచ్ చీకటి కర్ణాకర్, మాజీ సర్పంచ్ నలామాష సారయ్య, మండల పార్టీ నాయకుడు గూబ అశోక్, వార్డు సభ్యులు రాధికా-సంతోష్, అనూష-సురేష్, పార్టీ నాయకులు చిన్నపాక శ్రీనివాస్, వెంకన్న, వేణు, సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్లు

**హసన్ పర్తి**
**జూలై31 (ఉదయం ప్రతినిధి):**



తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో శుక్రవారం 55 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రజిత, 57వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..., తెలంగాణ ఉద్యమంలో కలిసి పని చేసిన గురుతులను నెమరు వేసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఉద్యమంలో ఆయన ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటంల పని చేసి, కార్యకర్తలను నాయకులను కలుపుకొని పోయే ఉద్యమ కాగడాను ఆ. దేవుడు ఆర్పేసాడని నిట్టూర్చారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని జన్మించుకోలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలతో కలిసి పెద్ది అమర్ హై అంటూ జోహార్లు అర్పించారు. సుదర్శన్ రెడ్డి కి నివాళులు అర్పించిన వారి లో పోగుల రమేష్, కందికొండ చేరాలు, జక్కుల విజయ్ కుమార్, సూర ప్రమోద్, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి శిక్షణే బాట

**సీడీఎంఏ ఓరియంటేషన్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**

**వర్ధన్నపేట**
**జూలై 31(ఉదయం ప్రతినిధి):**



తెలంగాణ సీడీఎంఏ ఆధ్వర్యంలో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ సహకారంతో రాష్ట్రంలోని మున్సిపల్ కౌన్సిల్ వార్డు సభ్యులకు నిర్వహించిన ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ పాలనలో వార్డు సభ్యుల బాధ్యతలు, పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణ, ప్రజా భాగస్వామ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన పట్టణాభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ శిక్షణ ద్వారా పొందిన పరి జ్ఞానాన్ని వర్ధన్నపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి వినియోగిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, వార్డు కౌన్సిలర్లు నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, తుమ్మల అరుణ, సిలువేరు కుమారస్వామి, తిరుపెల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి

## మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్






మహాదేవపూర్ జులై 31(వుదయం ప్రతినిధి):అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడం లక్ష్యంగా మండల స్థాయి అధికారులు పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ అన్నారు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం 45 రోజులకు ఒకసారి మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారిన చేసిన మేరకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.అనంతరం అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా నాలుగు రకాల పనులు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి గ్రామానికి ఊట కుంట, పంట కుంట మరియు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ యుద్ధ ప్రాతిపదికన ఆగస్టు 15 లోపు పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ప్రస్తుతము వర్షాకాలంలో అన్ని గ్రామ పంచాయతీలలో అంటు రోగాలు ప్రబలకుండా ప్రతిరోజు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా ఫేస్ టు ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామపంచాయతీ లలో ని ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ మల్లికార్జున్ రెడ్డి, డి. ఈ సాయిలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి, తాసిల్దార్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతయ్య, వివిధ గ్రామ పంచాయితీల సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు రమేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడులు




మహాదేవపూర్ జులై 31 (వుదయం ప్రతినిధి):
పేకాట స్థావరంపై దాడులు నిర్వహించినట్లు మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి తెలిపారు నమ్మదగ్గ సమాచారం మేరకు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.14,050/- నగదును స్వాధీనం స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు.పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా పేకాట,
గంజాయి, గుడుంబా, జూదం, కోడిపందేలు, బెట్టింగ్ లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు 8712658116 లేదా డయల్ 112/100 కి సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు.

# కానిస్టేబుల్ సంగీత కుటుంబానికి రూ.15 లక్షల చెక్కు అందజేత



భూపాలపల్లి జులై 31(వుదయం విలేకరి) భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మృతి చెందిన పోలీస్ మహిళ కానిస్టేబుల్ సంగీత కుటుంబ సభ్యులకు బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద మంజూరైన రూ.15 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కానిస్టేబుల్ సంగీత అకాల మరణం పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి పథకాలు ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం, పోలీసు శాఖతో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు తోపాటు కానిస్టేబుల్ సంగీత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం కార్మిక లోకానికి తీరని లోటు

## - బీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు రాంబాబు యాదవ్



ముషీరాబాద్, జూలై 31(వుదయం)మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం కార్మిక లోకానికి తీరని లోటని బీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు రాంబాబు యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్టీయూ రాష్ట్ర కార్యాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాంబాబు యాదవ్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. సివిల్ సప్లైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో హమాలీ కార్మికుల సంక్షేమానికి విశేష ప్రాధాన్యత ఇచ్చి, వారి కూలి రేట్ల పెంపు కోసం కృషి చేసి వేలాది మంది కార్మిక కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, నిబద్ధత చిరస్మరణీయమని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతితో తెలంగాణ కార్మిక వర్గం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం బీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ, బీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు మారయ్య తదితరులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# సతుల పెత్తనంలో పతుల అధికారాలు..?

జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం జిల్లా ప్రతినిధి) మహిళలకు సమాజంలో మగవారితో పాటు సమానంగా గౌరవం దక్కాలని ఆడవారు ఎందులో తక్కువ కాదని ప్రభుత్వం అన్ని రంగాలలో మగవారికి సమానంగా రిజర్వేషన్లను అమలుపరిచింది జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో ప్రజల ఓటుతో ఎన్నుకోబడ్డ మహిళా నాయకులకు అధికారుల తీరు వల్ల సమాజంలో అధికారికంగా గౌరవం దక్కటం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి, కొన్ని గ్రామాల్లో సతుల పెత్తనంలో పతుల అధికారాలు కొనసాగుతున్నట్లు ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి, మరికొన్నిచోట్ల అధికారులు మహిళా నాయకురాలకు అధికారం పై అవగాహన పెంచకపోవడంతో పాలనపై పతులు చొరవ తీసుకుంటున్నట్లు పలు రకాల చర్చలు జరుగుతున్నాయి, ఇదిలా ఉంటే మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించిన మండల సమీక్ష సమావేశంలో మండలంలోని ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త దర్జాగా వచ్చి సమావేశంలో పాల్గొనడంతో ఆమె అధికారంపై ఆయన పెత్తనం ఏంటో అంటూ స్థానికంగా చర్చలు జరిగాయి సర్పంచ్ భర్త అధికారికంగా నిర్వహించే సమావేశంలో పాల్గొనడంతో అధికారులు చూసి చూడనట్టు ఉండడంతో పలు రకాలుగా ఆరోపణలు వినిపించాయి.?

# ప్రజల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులు

**వర్ధన్నపేట నియోజకవర్గం అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఉద్యమ గుండె ఆగిపోయింది... ఉమ్మడి వరంగల్ ఓ నర్సంపేట మూగబోయింది. తెలంగాణ ఉద్యమానికి అంకితమైన యోధుడు, ప్రజల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు, పెద్ది సుదర్శన్ రెడ్డి**




పర్వతగిరి , జులై 31 ( వుదయం ప్రతినిధి ):వర్ధన్నపేట నియోజకవర్గం అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులుప్రజా నాయకుడు,ఉద్యమకారుడు,పేదల పెన్నిధి,పెద్ది సుదర్శన్ రెడ్డి గ అకాల మరణం పొందగా వారి అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మాటాడుతూ...ప్రజల మనసుల్లో మాత్రం పెద్ది అన్న చిరస్థాయిగా నిలిచిపోతారు.పదవి కంటే ప్రజల ప్రేమను గొప్పగా భావించిన నాయకుడు,పోరాటమే జీవితంగా మలిచిన ఉద్యమ వీరుడు మీ సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి.మరణం మీ శరీరాన్నే దూరం చేసింది, మీ ఆశయాలను, మీ పోరాట స్ఫూర్తిని కాదు ప్రతి తెలంగాణవాడి గుండెల్లో మీరు శాశ్వతంగా జీవిస్తారని వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ కుల్ల ఏకాంత గౌడ్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్రావు,ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్, యూత్ నాయకులు బొడ్డు పల్లి శ్రీకాంత్,భూక్య లక్ష్మణ్ మొ,,లగు వారు పాల్గొన్నారు.

# పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి లకు జన్మదిన శుభాకాంక్షలు పేలిపిన

## పర్వతగిరి మండల రిపోర్టర్ లు కరిమిళ్ల దుర్గారావు ఓ బోనాల సాంబయ్య



పర్వతగిరి , జులై 31 ( వుదయం ప్రతినిధి ): పర్వతగిరి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం టి వెంకటస్వామి జన్మదిన సందర్భంగా పర్వతగిరి మండల ఉదయం రిపోర్టర్ కరిమిల్ల దుర్గారావు నవతెలంగాణ రిపోర్టర్ బోనాల సాంబయ్య లు తహసీల్దార్ లకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ ఆయురారోగ్యాలతో ఆయురారోగ్యాలతో వుండి వృత్తి రీత్యా ప్రజలకు సేవలు చేయాలనీ కోరారు. ముందు ముందు వృత్తి రీత్యా ఉన్నత పదవులు పొందాలని కరిమిల్ల దుర్గారావు బోనాల సాంబయ్య ఆకాంక్షించారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్, జూలై 31(వుదయం)ముషీరాబాద్ డివిజన్ పరిధిలోని ముషీరాబాద్ చౌరస్తాలో సీనియర్ నాయకుడు టి. సోమన్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన గొప్ప నాయకుడని, ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు, రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.
అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, శివ ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బల్ల ప్రశాంత్, సదా, మోహిన్, సంతోష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్, ఆగస్ట్ 01:
నగరంలోని వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని గురువారం రాత్రి ఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు – నాందేవాడ (ఆర్ వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మగుట్ట వద్ద సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్ యూబీ అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి పెళ్లి పత్రిక అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే

## కుమార్తె వివాహానికి ఆహ్వానించిన తోట



నిజాంసాగర్ జూలై 31(వుదయం ప్రతినిధి) : జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన కూతురి వివాహ పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ కుమార్తె వివాహం ఆగస్టు16 వ తేదీన బిచ్కుంద మండల కేంద్రంలో జరుగుతుందని ఈ వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని సాదరంగా ఆహ్వానించారు.
ఆహ్వాన పత్రికను స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వివాహ వేడుక విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**



నిర్మల్ జిల్లా 31 జూలై 2026 (వుదయం ప్రతినిధి)ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రాజెక్టుల పరిస్థితి, పంటల సాగు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల్లో భారీ వర్షాల వలన ప్రాజెక్టుల నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో--ఔట్‌ఫ్లో పరిస్థితులు, దెబ్బతిన్న రహదారులు, వంతెనల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రహదారులు, వంతెనలు దెబ్బతిన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులకు వస్తున్న ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులకు పంట మార్పిడి విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి పంటకు బదులుగా ఆయిల్‌పామ్, కంది, నువ్వులు, పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. కొత్త పంటల సాగుకు అవసరమైన విత్తనాల సరఫరాకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొంటూ రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలని సూచించారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండాయని తెలిపారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు వేగంగా చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తోందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గతంలో జిల్లాలో 38 శాతం వర్షపాతం లోటు ఉండగా ప్రస్తుతం అది 6 శాతానికి తగ్గిందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల్లో 17 మండలాలు సాధారణ వర్షపాతం స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు. గతంలో నీటి ఎద్దడి మండలాలుగా ఉన్న ఇంద్రవెల్లి, భోరజ్, సిరికొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలు ప్రస్తుతం సాధారణ పరిస్థితికి చేరుకున్నాయని వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 5,93,670 ఎకరాల్లో పంటల సాగు నమోదైందని, అందులో 4,37,698 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కంది సాగు 44 వేల ఎకరాల నుంచి 56,751 ఎకరాలకు పెరిగిందని తెలిపారు. సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, ఆదిలాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమీక్ష..



రాయపర్తి జూలై 31(వుదయం ప్రతినిధి): మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ వై శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షత వహిస్తున్న సమావేశంలో మండల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, వ్యవసాయం తదితర అంశాలపై విస్తృతంగాచర్చించారు.సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తమ శాఖలకు సంబంధించిన పనుల పురోగతినివివరించారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, రైతులకు అవసరమైన సేవలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సంబంధిత అధికారులు సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య , వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ప్యాక్స చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎంపీడీవో పాక శ్రీనివాస్, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఏవో గుమ్మడి వీరభద్రం, ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల వార్డు మెంబర్స్ ఫోరం ఇన్‌చార్జిగా నియామకం

### వద్లకొండ గ్రామ పంచాయతీ 2 వ వార్డు మెంబెర్ వల్లందాసు రాజు( అక్రమ్ )



పర్వతగిరి , జులై 31( వుదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వద్లకొండ గ్రామానికి చెందిన 2వ వార్డు సభ్యుడు వల్లందాసు రాజు (అక్రమ్)ను పర్వతగిరి మండల వార్డు మెంబర్స్ ఫోరం ఇన్‌చార్జిగా నియమించినట్లు రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి ప్రకటించారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వల్లందాసు రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాలు, మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వార్డు సభ్యులందరినీ సమన్వయం చేసుకొని ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణకు తీరని లోటు: చల్లా ధర్మారెడ్డి.



పరకాల, జూలై 31 (వుదయం ప్రతినిధి): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చురుకైన పాత్ర పోషించారని, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షల సాధనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన మరణం తెలంగాణ సమాజానికి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## . ప్రక్రియలో రాష్ట్రంలో ద్వితీయ స్థానం.. పరకాల ఆర్డీవోకు సత్కారం.



పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి): ఎస్.ఐ.ఆర్. (ా.×.=.) ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించిన పరకాల రెవెన్యూ డివిజన్‌కు గుర్తింపుగా ఆర్డీవో డి.ఎస్. వెంకన్నను బీజేపీ పరకాల పట్టణ శాఖ ఘనంగా సత్కరించింది. పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతిలాల్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకు సంజీవని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

- **ఆగస్టు 1 నుండి 7 వరకు 'తల్లి పాల వారోత్సవాలు'**
- **ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలి**



హనుమకొండ, జులై 31 (వుదయం ప్రతినిధి) : నవజాత శిశువులకు ముర్రుపాలు సంజీవని లాంటివని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలే అమృతమని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్న "తల్లి పాల వారోత్సవాలు" పురస్కరించుకుని ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు వచ్చే పసుపు రంగు ముర్రుపాలలో (కొలెస్ట్రమ్) ప్రోటీన్లు, విటమిన్ ఎ, బి, ఐరన్ మరియు రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శిశువును కామెర్లు, విరేచనాల నుండి కాపాడతాయి.

ఆరోగ్యకరమైన ఎదుగుదల, తల్లిపాలు తాగే పిల్లలు శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా బారిన పడకుండా బలంగా, తెలివిగా పెరుగుతారు. సీసా పాల కంటే తల్లి పాలే అత్యంత సురక్షితమైనవి.

తల్లికి ప్రయోజనాలు, బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి మనశ్శాంతి లభించడమే కాకుండా, కాన్పు తర్వాత రక్తస్రావం తగ్గుతుంది. పాలిచ్చే కాలంలో ఇది సహజ గర్భ నిరోధకంగా కూడా పనిచేస్తుంది.

పాలిచ్చే విధానం, ఆహార నియమాలు

మొదటి 6 నెలలు: బిడ్డ పుట్టిన దగ్గర నుండి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలి, ఎటువంటి ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వకూడదు. రోజుకు (పగలు, రాత్రి కలిపి) 8 నుండి 10 సార్లు పాలివ్వాలి.

పాలిచ్చే సరైన పద్ధతి బిడ్డ తల, శరీరం తల్లి ఒడిలో అడ్డంగా ఉండేలా ఆసరా ఇవ్వాలి. బిడ్డ నోరు తెరవగానే చనుమొన పూర్తిగా నోట్లోకి వెళ్లేలా పట్టుకోవాలి. రెండు వైపులా కనీసం 20 నిమిషాల చొప్పున పాలు పట్టాలి.

అదనపు ఆహారం: 7-8 నెలల వయస్సులో తల్లిపాలతో పాటు 3 సార్లు, 9-11 నెలల వయస్సులో తల్లిపాలతో పాటు 4 సార్లు అనుబంధ (పై) ఆహారం అందించాలి.

?తల్లి పాల విశిష్టతను ప్రతి ఒక్కరూ గుర్తించి, పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని డాక్టర్ అప్పయ్య కోరారు.

## " పెద్ది సుదర్శన్ రెడ్డి "కి అన్నారం ( షరీఫ్ ) తో అనుబంధం మర్వలేనిది

### పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్ గౌడ్

పర్వతగిరి , జులై 31 ( వుదయం ప్రతినిధి ):టిఆర్ఎస్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారం తో ప్రత్యేక అనుబంధం కలదు . ఉద్యమ సమయంలో ఆయా గ్రామాలలో ఉద్యమాన్ని విస్తరించే క్రమంలో అప్పటి టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దెలను ఏర్పాటు చేయుటకు పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయడం కోసం స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఆ క్రమంలో 2011సంవత్సరం అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ జండా గద్దె నిర్మానాన్నీ మండల నాయకులతో కలిసి సందర్శించి పలు సూచనలు చేశారు . 2012 డిసెంబర్ స్టేషన్ గణపురం కాంగ్రెస్ ఎమ్మెల్యే గా ఉన్న తాడికొండ రాజయ్య తన ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేసి టిఆర్ఎస్ లో చేరి స్టేషన్ ఘనపూర్ నుండి వర్ధన్నపేట మహబూబాబాద్ నియోజకవర్గాల వరకు పాదయాత్ర మొదలుపెట్టగా పాదయాత్రలో దివంగత కీ. శే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తో పాటు మహబూబాబాద్ మాజీ బానోతు శంకర్ నాయక్ , వరంగల్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ , వర్ధన్నపేట టీఆర్ఎస్ ఇంచార్జి గా ఉన్న మాజీ ఎంపీ పసునూరి దయాకర్ దొమ్మటి సాంబయ్య జిల్లా ముఖ్య నాయకులతో, ఎమ్మెల్యేలతో కలిసి పాదయాత్ర నిర్వహించి ఇప్పటి పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ విజ్ఞప్తి మేరకు అన్నారంలో తన ఇంటిలో బస చేసి తిరిగి ఉదయం పాదయాత్రను కొనసాగించారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఏదు దొడ్ల జితేందర్ రెడ్డి , మాజీ ఏఎంసీ డైరెక్టర్లు పట్టపురం ఏకాంతం గౌడ్ ,బోయినపల్లి యుగంధర్ రావు, ఏనుగళ్ళు మాజీ ఎంపీటీసీ కోలా మల్లయ్య యాదవ్, మండల బిఆర్ఎస్ మండల యువత నాయకుడు బూర శ్యామ్ , పిండి వెంకటేశ్వర్లు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె.షేక్ షబ్బీర్ ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బుర్ర యాకయ్య కార్యకర్తలను ఉద్యమ నాయకులను గుర్తుపట్టి మరి తమ్ముళ్లు బాగున్నారా అని మందలించే గొప్ప నాయకుడిని కోల్పోవడం తీరని లోటని పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని టిఆర్ఎస్ నేతలు నివాళులు అర్పించారు.



నేడు ముగిసిన ఉద్యమ కెరటం ప్రస్తావం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ ప్రజలకు తీరని లోటు మాజీ ఏఎంసీ డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ...ఉద్యమ సహచరుడు, సోదరుడు, మంచి మనసున్న మనిషి పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అకాల మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి, విషాదానికి గురిచేసింది.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో మృత్యువును జయించి తిరిగి వస్తారనే ఆశతో మనమంతా ఎదురుచూశాం. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్తను జీర్ణించుకోవడం ఎంతో కష్టంగా ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన పోరాట యోధుడిగా, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సోదరుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతారుఆయన మన మధ్య లేకపోవడం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి తీరని లోటు. వ్యక్తిగతంగా నాకు ఒక ఉద్యమ సహచరుడిని, ఆత్మీయ సోదరుడిని కోల్పోయిన బాధ ఇది అన్నారు.పెద్ది సుదర్శన్ అన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ తెలియజేసారు.

## ఉచిత వైద్య శిబిరం సమాచారం ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం.?

### మంత్రి శ్రీధర్ బాబు ఆశయాలు నెరవేరేనా.?



మహాదేవపూర్ జులై 31(వుదయం ప్రతినిధి):రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపాదరావు సోదరీమణి అయినా సువర్ణమాల (తాయి) స్మారకంగా మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఐడిబిఐ సహకారంతో ఎంఎన్జె ఆసుపత్రి హైదరాబాద్, ఓమెగా ఆసుపత్రి కరీంనగర్ వైద్యులు మరియు వైద్య సిబ్బందిచే శుక్రవారం ఉచిత కాన్సర్, కంటి నిర్ధారణ పరీక్షలు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఇదిలా ఉంటే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా తీర్చిదిద్దాలని దానితోపాటు నియోజకవర్గంలో ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా కార్యచరణ చేపడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. దానిలో భాగంగానే కార్పొరేట్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచిత సేవలు అందించి ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఉచిత కాన్సర్, కంటి నిర్ధారణ పరీక్షలు చేసేవిదంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంపై ప్రజలకు సమాచారం అందించడంలో అధికారులతో పాటు నాయకులు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ ఉందనే విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న కొందరు ప్రజలు శిబిరానికి చేరుకొని సమాచారం అందితే ముందుగా వచ్చేవాళ్ళమనే చర్చలు జరిగాయి దీంతో అధికారులు, పాలకుల తీరుతో మంత్రి శ్రీధర్ బాబు ఆశయాలు నెరవేరేనా అనే చర్చలు జరిగాయి.?

## పదవీ విరమణ చేసిన అధికారులను ఘనంగా సత్కరించిన సీపీ



వరంగల్ క్రైం, జూలై 31 (వుదయం ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న పోలీసు అధికారులు ఎస్. ఐలు అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏ ఎస్. ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింగం లను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ పోలీస్ అధికారులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం నిలిచే పోలీస్ అధికారుల తమ వంతు పూర్తి సహకారాన్ని అందించిన కుటుంబ సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రస్తుత రోజుల్లో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడంతో నేడు ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని. పదవి విరమణ చేసిన అధికారులు తప్పనిసరిగా ఏదో ఒక వ్యాపకాన్ని ఎంచుకోవాలని, ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చిస్తూ, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవే మా లక్ష్యం -- మానవత్వమే మా మార్గం



హసన్ పర్తి జూలై31 (వుదయం ప్రతినిధి): లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో మండల ప్రాథమిక వైద్యశాలలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ గోపరాజు యాదగిరి, కార్యదర్శి లయన్ పావుశెట్టి శ్రీధర్, కోశాధికారి లయన్ చకిలం చంద్రశేఖర్, లయన్స్ సభ్యులు కృపాకర్, శ్యాంసుందర్, తోట సంపత్ తదితరులు పాల్గొన్నారు. సేవలోనే సంతృప్తి... సేవలోనే సంతోషం ఉందని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు.

## తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు పెన్షన్ నిర్ణయం హర్షణీయం: ఈవి శ్రీనివాసరావు



హనుమకొండ టౌన్, జూలై 31 (వుదయం ప్రతినిధి) : తలసేమియా, సికిల్ సెల్ బాధితుల కోసం 2018లో విడుదలైన జీవో ప్రకారం పెన్షన్‌ను ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (×=జూ) తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు.

?రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) నేతృత్వంలో ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. నిరంతర రక్త మార్పిడి, మందుల ఖర్చులతో ఇబ్బంది పడుతున్న బాధితులకు ఈ పెన్షన్ ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు.?బాధితుల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలకు ఈవి శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రోళ్లకల్ గౌడ సంఘం నాయకుడు దివంగత మడ్డి పెద్ద రాములు సంవత్సరికంలో నివాళులు అర్పించిన

### మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రోళ్లకల్ గ్రామ సర్పంచ్ దేవి - మంగ్య నాయక్



పర్వతగిరి , జులై 31 ( వుదయం ప్రతినిధి ):పర్వతగిరిమండలంలో రొల్లకల్ గ్రామంలో గౌడ సంఘం నాయకుడు దివంగత మడ్డి పెద్ద రాములు సంవత్సరిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కంటెస్టెడ్ జెడ్పీటీసీ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, రోళ్లకల్ గ్రామ సర్పంచ్ దేవి - మంగ్య నాయక్ హాజరై మడ్డి పెద్ద రాములు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ మూడు జాంప నాయక్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన డా. బి. రాజారెడ్డి



వరంగల్ టౌన్, జూలై 31 (వుదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డా. బి. రాజారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, జిల్లాలోని వైద్య సేవల పురోగతిపై చర్చించారు. తదనంతరం కార్యాలయ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతీ ఉద్యోగి సమన్వయం, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, ప్రభుత్వ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. రాజమౌళి, డా. సాజిదా, డా. ఇక్తిదార్ అహ్మద్, డా. అరుణ్ జోషి, డా. అఖిల్, డీఎంఓ రజనీ, సూపరింటెండెంట్ అనిల్ కుమార్, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పే స్కేల్ ను వెంటనే అమలు చేయాలి.



పెద్దవంగర జులై 31 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం అమలులో అత్యంత క్రియాశీలకంగా,బాధ్యతయుతంగా పనిచేస్తున్న విబిజి రామ్ జి (ఉపాధి హామీ) ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని విబిజి రామ్ జి మండల సిబ్బంది డిమాండ్ చేశారు.రాష్ట్ర మరియు జిల్లా జెఏసి ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ కి వినతి పత్రం అందించి నల్లబ్యాడ్జి లు ధరించి నిరసన తెలియజేసారు. విబిజి రాంజీలో పనిచేస్తున్న ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ అమలు చేసి, తక్షణమే 3 నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలనీ, ప్రతి నెల 1వ తేదిన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల సమ్మె కు కూడా వెనుకాడబోమని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సూదగాని యాకయ్య,సుమన్,సురేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.